# ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌కు కార్మిక విభాగం సంపూర్ణ మద్దతు

శంషాబాద్ రూరల్, అక్టోబర్ 18: రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌కు బీఆర్ఎస్ కార్మిక విభాగం సంపూర్ణ మద్దతు తెలుపుతుందని శంషాబాద్ మండల కార్మిక విభాగం ఉపాధ్యాక్షుడు నరేశ్ గౌడ్ తెలిపారు. బుధవారం ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌ను కలిసి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2009 నుంచి రాజేంద్రనగర్‌లో ఓటమి ఎరుగని నాయకుడిగా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజల మధ్యలో ఉంటున్న ప్రకాశ్ గౌడ్‌కు కార్మిక విభాగం మద్దతు తెలుపుతుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నట్లు వివరించారు. అన్ని వర్గాలకు న్యాయం చేస్తూ ముందుకు సాగుతున్న సీఎం కేసీఆర్‌ను మరోసారి అధికారంలోకి తీసుకురావడం కోసం తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.



ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌ను కలిసి మద్దతు తెలుపుతున్న కార్మిక విభాగం ఉపాధ్యాక్షుడు నరేశ్ గౌడ్



శంషాబాద్ మున్సిపాలిటీ చారినగర్ కాలనీలో దేవాలయ వద్ద కల్యాణోత్సంలో పాల్గొన్న కౌన్సిలర్ సునీతాదయానంద్, తదితరులు

## ఆలయాల నిర్మాణంతో భక్తిభావం పెరుగుతుంది

శంషాబాద్ రూరల్, అక్టోబర్ 18: దేవాలయాల నిర్మాణంతో ప్రజల్లో భక్తిభావం పెరుగుతుందని శంషాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ సునీతాదయానంద్ తెలిపారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు చారినగర్ కాలనీలో పురాతన ఎల్లమ్మ, పొచమ్మ గ్రామ దేవతల ఆలయాలను కౌన్సిలర్ సొంత ఖర్చులతో పునర్ నిర్మాణం చేశారు. బుధవారం విగ్రహ ఆవిష్కరణతో పాటు అమ్మవారి కల్యాణోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. దేవాలయాల నిర్మాణంతో ప్రజల్లో భక్తిభావం పెరిగి చేడుమార్గల వైపు వెళ్లకుండా ఉంటుందన్నారు. చారినగర్ కాలనీలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ సహకారంతో వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు దయానంద్, రాములు, కృష్ణ, గణేశ్, బాల్‌రాజ్, రాజుతో పాటు పలువురు మహిళలు కాలనీవాసులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా వాహనాల తనిఖీలు

మణికొండ, అక్టోబర్ 18: సార్వత్రిక ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన సందర్భంగా నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో పోలీసులు అడుగడుగునా వాహనాల తనిఖీలను పటిష్టంగా చేపడుతున్నారు. ఇటీవల రూ.22లక్షల నగదును నార్సింగి పోలీసులు తనిఖీల్లో పట్టుకుని సీజ్ చేశారు. అదేవిధంగా పోలీస్‌స్టేషన్ పరిధిలోని హైదర్షాకోట్, నార్సింగి, గండిపేట-శంకర్‌పల్లి చౌరస్తా, ఆయా గ్రామాల ప్రధాన చౌరస్తాలతో పాటు అనుమానాస్పద ప్రాంతాల్లో ఎక్కడికక్కడా గట్టి భద్రతను ఏర్పాటు చేశారు. ఏమాత్రం అనుమానంగా కనిపించిన వాహనాలను తనిఖీలు చేయడంతో పాటు రూ.50వేలకు మించిన ఓ వ్యక్తి అదనంగా నగదు ఉంటే వాటికి సంబంధించిన రశీదులను పోలీసులు అడుగుతున్నారు. మరోవైపు నిఘావిభాగానికి సంబంధించి పలు చోట్ల కేంద్ర బలగాలు మఫ్టీలో పర్యటిస్తుండటంతో అక్రమదారిలో నగదును తీసుకువెళ్లే స్థానిక పోలీసుల కన్నా ముందే కేంద్ర బలగాల కనుసన్నల్లో పనిచేస్తున్న నిఘా వర్గాలు అనుమానితులపై డేగ కన్ను వేస్తున్నారు. ఎన్నికల నియమావళి అతిక్రమిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరిస్తున్నారు.



రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న అడిషనల్ డీసీపీ రేష్మి పెరముల్, తదితరులు



విజ్ఞాన్ కళాశాలలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో మాట్లాడుతున్న కళాశాల చైర్మన్ గౌరీ సతీశ్, చిత్రంలో బతుకమ్మలతో విద్యార్థులు

## విప్ గాంధీకి మరోసారి మద్దతుగా నిలవండి..



మియాపూర్ డివిజన్‌లో ఇంటింటి ప్రచారంలో విప్ గాంధీ సతీమణి అరెకపూడి శ్యామల

మియాపూర్, అక్టోబర్ 18 : సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల తోడ్పాటుతో వేల కోట్ల నిధులను మంజూరు చేయించి నియోజకవర్గ అభివృద్ధికి విప్ గాంధీ అహర్నిషలు కృషి చేసారని ఎమ్మెల్యే సతీమణి ఆరెకపూడి శ్యామల అన్నారు. నిరంతరం ప్రజాసేవా లక్ష్యంగా పని చేస్తున్న సర్కారుకు , విప్‌కు నియోజకవర్గ ప్రజలు మద్దతుగా నిలవాలని ఆమె కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మియాపూర్ డివిజన్‌లో విప్ గాంధీ భార్య శ్యామల, కార్పొరేటర్ సతీమణి ఉప్పలపాటి సుమలత, కుటుంబ సభ్యులు, డివిజన్ నేతలతో కలిసి బుధవారం ఆమె ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్యామల మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ హయాంలో విశేషమైన ప్రగతి చోటు చేసుకున్నదని, ఎన్నో సంక్షేమ పథకాలు పేదల దరి చేరాయన్నారు. నియోజవర్గంలో రూ. 9 వేల కోట్లను వెచ్చించి ఎన్నో మౌలిక వసతులను కల్పించారని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తున్న గాంధీకి ఓటర్లంతా అండగా నిలవాలని, మూడోసారి ఘన విజయాన్ని అందించాలని శ్యామల కోరారు. ఈకార్యక్రమంలో కిరణ్, చంద్రిక, రోజా, సుప్రజ, బుచ్చిబాబు, పృథ్వీ, రాధిక తదితరులు పాల్గొన్నారు.



## డీసీ రవికుమార్‌కు సన్మానం

మురుకి వాడల అభివృద్ధి కోసం కృషి చేసిన రాజేంద్రనగర్ సర్కిల్ ఉపకమిషనర్ రవికుమార్‌కు ఇటీవలె ఢిల్లీలోని ఓయాసిస్ యూనివర్సిటీ వారు డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జైభీం జై రాం సంఘం సభ్యులు బుధవారం రవికుమార్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జై భీం జైరాం సంఘం సభ్యులు ఎడ్ల కాడ సూర్యం, ఉపేందర్, సుభాష్, లేవీ రాజ్, చంద్రశేఖర్, అనిల్ కుమార్, నాని నర్సింగ్‌రావు, శ్రీనాథ్, గౌతం, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

– బండ్లగూడ, అక్టోబర్ 18




గ్లోబల్ హెల్త్ కేర్ ఎక్సలెన్సీ అవార్డును స్టార్ క్రికెటర్ సునీల్ గవాస్కర్ చేతుల మీదుగా తీసుకున్న సందర్భంగా చౌహాన్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, డాక్టర్ ఉదయ్ చౌహాన్‌ను అభినందిస్తున్న వైద్య సిబ్బంది, తదితరులు



పద్మశ్రీ అవార్డు గ్రహీత కిన్నెర మొగిలయ్యను సన్మానిస్తున్న శంషాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ బండి గోపాల్‌యాదవ్, తదితరులు

– శంషాబాద్ రూరల్, అక్టోబర్ 18

## 20న బ్రహ్మకుమారి నూతన భవనం ప్రారంభం



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బ్రహ్మకుమారి నిర్వాహకులు

శంషాబాద్ రూరల్, అక్టోబర్ 18: శంషాబాద్‌లో ఏర్పాటు చేసిన బ్రహ్మకుమారీస్ నూతన భవనాన్ని ఈనెల 20న ప్రారంభించనున్నట్లు శంషాబాద శాఖ నిర్వాహకులు శక్తి తెలిపారు. బుధవారం శంషాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ఈనెల 20న నూతనంగా నిర్మాణం చేసిన భవనాన్ని చేవెళ్ల ఎంపీ రంజీత్‌రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ చేతుల మీదగా ప్రారంభిస్తారని వివరించారు. సమావేశంలో లక్ష్మి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## ఓటు నమోదు చేసుకోవాలి

బండ్లగూడ, అక్టోబర్ 18: 18 ఏండ్లు నిడిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని.. ఈనెల 30 వరకు అవకాశం ఉందని రిటర్నింగ్ అధికారి మల్లయ్య తెలిపారు. బుధవారం ఆయన తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో 5,53,590 ఓటర్లు ఉన్నాయని, అందులో పురుషులు 2,88,878 మంది, మహిళలు 2,64,674 మంది, ఇతరులు 39 మంది ఉన్నాని తెలిపారు. 45 మంది సెక్టోరియల్ అధికారులను నియమించామని చెప్పారు. ఓటరు జాబితాలో తమ పేరు ఉందో.. లేదో ఆన్‌లైన్‌లో చూసుకోవాలని కోరారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో సుమారు కోటి రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పలువురు అధికారులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రిటర్నింగ్ అధికారి మల్లయ్య

## రేపు ఆరె మైసమ్మ ఆలయంలో మాత విశాల్ జాగరణ

బండ్లగూడ, అక్టోబర్ 18: బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆరె మైసమ్మ దేవాలయం వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం మాత విశాల్ జాగరణ కార్యక్రమం దేవాలయ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు ఆలయ పునర్నిర్మాణ ధర్మకర్త బండ సూరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొలిచిన వారికి కొంగు బంగారమై నిలిచే చల్లని తల్లి ఆరె మైసమ్మ దేవాలయమని పేర్కొన్నారు. మాతా విశాల్ జాగరణ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులే అని తెలిపారు.